


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

మంగళవారం 03 మార్చి 2026 పేజీలు 03




## ప్రజావాణి దరఖాస్తులను
# త్వరగా పరిష్కరించాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్:**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాసరావు తో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మంచిర్యాల పట్టణానికి చెందిన గజెల్లి నర్సయ్య తన భూమిలోకి కొందరు అక్రమంగా చొరబడి బోర్ వేశారని, ఈ విషయమై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం దుగ్నేపల్లి గ్రామానికి చెందిన కాసిపాక విజయ్ కుమార్, బెల్లంపల్లి పట్టణం కాంట్రాక్టర్ బస్తీకి చెందిన దాగం చరణ్ తాము తెలంగాణ మలిదశ ఉద్యమంలో



క్రియాశీలకంగా పాల్గొని పోరాడామని, తమ పేర్లను ఉద్యమకారుల జాబితాలో నమోదు చేయాలని కోరుతూ వేరువేరుగా అర్జీలు సమర్పించారు. భీమిని మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ అబ్ రార్ తమ తాత ముత్తాతలకు చెందిన షెత్ సింధీ భూములను అన్యాక్రాంతం కాకుండా తమకు వర్తించే విధంగా న్యాయ సహాయం అందించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తాండూర్ మండలం చౌటపల్లి గ్రామానికి చెందిన చునార్కర్ తారాబాయి, చునార్కర్ శ్యాం రావు తాము సంవత్సరాలుగా కాస్తు, కబ్జాలో ఉండి సాగు చేసుకుంటున్న భూమికి నూతన పాసుపుస్తకాలు మంజూరు చేయాలని కోరుతూ వేరువేరుగా అర్జీలు సమర్పించారు. మందమర్రి మండలం అందుగులపేట గ్రామానికి చెందిన బొద్దుల స్వప్న దివ్యాంగురాలు అయిన తనకు ప్రభుత్వ పథకాలు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నస్పూర్ మండలం శ్రీరాంపూర్ కు చెందిన పోలికోట సుజిత్ నిరుపేద ట్రాన్స్ జెండర్ అయిన తనకు రెండు పడక గదుల ఇండ్ల పథకంలో ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. డీ మార్కేషన్, జాతీయ రహదారుల విస్తరణలో అవార్డు పెంచాలని, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, ప్రభుత్వ భూముల కబ్జాలు, బఫర్ జోన్ ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని, అభివృద్ధి చర్యలు తీసుకోవాలని, అంత్యోదయ కార్డు మంజూరు కొరకు ఇతర అంశాలపై దరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని దుద్దిల్ల శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మంథని నియోజకవర్గ శాసనసభ్యులుగా ప్రజలకు ఎనలేని సేవలు చేశారని, మంథని ప్రాంత అభివృద్ధిపై విశేష కృషి చేశారని తెలిపారు. ప్రభుత్వం మహనీయుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## దివ్యాంగుల కొరకు ప్రత్యేక సదరం
# శిబిరాలు

### - జిల్లా కలెక్టర్ కె.హరిత

**ఆసిఫాబాద్ బ్యూరో, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలోని దివ్యాంగుల కొరకు ప్రత్యేక సదరం శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో న్యూఢిల్లీ నుండి క్యాబినెట్ కార్యదర్శి రాజన్ శర్మ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి దత్తరావు లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు సదరం ధ్రువపత్రాల కొరక 327 మంది దివ్యాంగులు స్లాట్ బుక్ చేసుకున్నారని, వారి కోసం ప్రత్యేక సదరం శిబిరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందని, దివ్యాంగులు సదరం శిబిరాలను సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెన్షన్ విభాగం అధికారులు, డి పి ఎమ్ రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు

### - సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలి
### - ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో ఆలస్యం చేయకూడదు : జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.




**నిర్మల్ ప్రతినిధి మార్చి 2, సూర్య మేజర్ న్యూస్.**

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో ఆలస్యం చేయకూడదని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆమె స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను కలెక్టర్ కు సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు ప్రభుత్వ విద్యా సంస్థలు, వసతి గృహాలు తనికి చేస్తూ ఉండాలని తెలిపారు. వేసవి కాలం, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నీటి ఎద్దడి ఉండే ప్రాంతాలు గుర్తించి, నీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. మండల ప్రత్యేక అధికారులు యూరియా యాప్ వినియోగంపై రైతులకు అవగాహన కల్పిస్తూ ఉండాలన్నారు. జిల్లాలో ఫిబ్రవరి 8వ తేదీ నుంచి ప్రారంభమైన యూరియా బుకింగ్ యాప్ ద్వారా, ఇప్పటివరకు రైతులు, 1 లక్షా 60 వేల యూరియా బస్తాలు బుక్ చేసుకొని, 1 లక్షా 40 వేల యూరియా బస్తాలు తీసుకున్నారని చెప్పారు. ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్నందున, మండల ప్రత్యేక అధికారులు, సంబంధిత మండలాల్లో పరీక్ష కేంద్రాలను తనిఖీ చేస్తూ ఉండాలన్నారు. సీఎం కప్ పోటీలలో రాష్ట్రస్థాయిలో జిల్లాకు 4 బంగారు పతకాలు, 8 వెండి పతకాలు, 13 కాంస్య పతకాలు కలిపి మొత్తం, 25 పతకాలు రావడం గర్వకారణం అని తెలిపారు. ఇందుకుగాను, అధికారులకు, కోచ్ లకు, క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు. అంతకుముందు, ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన డిసిఓ నర్సయ్య ఆత్మకు శాంతి చేకూరాలని కలెక్టర్, అధికారులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జిల్లా అధికారి మృతి చెందడం బాధాకరమైన విషయమని విచారం వ్యక్తం చేశారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి
# ..కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్**

కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షిష, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి



ద్వారా వచ్చే ప్రతి దరఖాస్తులను నిర్లక్ష్యం చేయకుండా శాఖల వారీగా సమీక్షించి, నిర్ణీత గడువులో పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, సామాజిక భద్రతా పెన్షన్లు, ఉపాధి హామీ పనులు, భూభారతి సమస్యలు తదితర అంశాలకు సంబంధించి మొత్తం 87 అర్జీలు అందినట్లు తెలిపారు. ఆయా అర్జీలను సంబంధిత శాఖలకు వెంటనే పంపించి, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు న్యాయం చేయడమే లక్ష్యంగా పనిచేయాలని, సమస్యల పరిష్కారంలో జాప్యం జరగకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ స్రవంతి, డిఆర్డీఓ రవీందర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి మనోహర్, ఏవో వర్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



ఏరియాలో 93 శాతం

# బొగ్గు ఉత్పత్తి

## - ఉత్పత్తి పనిగంటలను సద్వినియోగం చేసుకొని ప్రతి ఉద్యోగి సంస్థ అభివృద్ధికి పాటుపడాలి

## - ఏరియా జిఎం రాధాకృష్ణ



**మందమర్రి, మార్చి 2, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి ఏరియాలోని భూగర్భ, ఉపరితల గనుల్లో గత ఫిబ్రవరి మాసానికి గాను నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాల్లో 93 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించడం జరిగిందని, అలాగే రోజుకు 2 రేకులు బొగ్గు రవాణా జరుగుతున్నట్లు ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ తెలిపారు. జిఎం కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శాంతిఖనిలో 10 వేల టన్నులకు గాను 399 టన్నులు, కేకే 5 గనిలో 19 వేల 500 టన్నులకు గాను 20193 టన్నులు, కాసిపేట గనిలో 19 వేల టన్నులకు గాను 12 వేల 544 టన్నులు, కాసిపేట 2 గనిలో 16 వేల టన్నులకు గాను 11627 టన్నులు, కేకే ఓసిపి లో 1.6 లక్షలకు గాను 1.63 లక్షల టన్నులు సాధించినట్లు తెలిపారు. ఏరియాలో 46 రేకుల బొగ్గు రవాణా జరిగినట్టు తెలిపారు. భూగర్భ గనులలో ఉద్యోగుల గైర్హాజరు మూలంగా బొగ్గు ఉత్పత్తికి విఘాతం కలుగుతుందని, ఈ సమస్యను పరిష్కరించడానికి యూనియన్ నాయకులతో కలిసి ముందుకు వెళు_న్నట్టు ఆయన స్పష్టం చేశారు. ఉద్యోగులు అధికారులు యూనియన్ నాయకుల సహాయ సహకారాలతో భూగర్భగనుల్లో 100 శాతం బొగ్గు ఉత్పతి సాధించడానికి కృషి చేస్తున్నామన్నారు. అదేవిధంగా గైర్హాజరు శాతాన్ని తగ్గించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. వార్షిక సంవత్సరం ముగిసేందుకు మరో నెల రోజుల సమయం ఉన్నందున ఏరియాకు నిర్దేశించిన వార్షిక లక్ష్యం అధిగమించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఏరియాలో కేకే5 గని, కేకే ఓసి గనులు 100 శాతం ఉత్పత్తి సాధించాయని, ఈ ఉత్పత్తికి కృషి చేసిన ప్రతి ఒక్క ఉద్యోగికి అధికారులను జిఎం అభినందించారు. ప్రతి ఉద్యోగి ఉత్పత్తి పనిగంటలను సద్వినియోగం చేసుకొని సంస్థ అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ ఈ ఀ ఎం బాలాజీ భగవతీ జ, ఎస్ఓటు జిఎం జి ఎల్ ప్రసాద్, ఏరియా ఇంజనీర్ ఈఀఎం బాలాజీ భగవతి జ, డీజీఎం పర్సనల్ అశోక్, ఐఈడి కిరణ్ కుమార్, సీనియర్ పర్సనల్ అధికారి సత్యనారాయణ, డిప్యూటీ ఫైనాన్స్ మేనేజర్ సరిత తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ లో వన్యప్రాణుల రక్షణపై చిత్రలేఖనం, వ్యాస రచన పోటీలు

**పెంచికల్ పేట్ , మార్చి 2, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా ఆటవి శాఖ అధ్వర్యంలో



పెంచికల్పేట్‌లోని కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులనెబఎ వన్యప్రాణుల రక్షణపై అవగాహన సదస్సు, చిత్రలేఖనం, వ్యాస రచన పోటీలు నిర్వహించారు. పిల్లలకు వన్యప్రాణుల పరిరక్షణ ప్రాముఖ్యతను తెలియజేసేందుకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పోటీలలో గెలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ ఆస్మా, ఎఫ్ఎస్ఓ సుభాన్ గౌరి, ఎఫ్‌బీఓ ఆరవింద, ఎఫ్‌బీఓ లచన్న, ఎఫ్‌బీఓ మహేష్, ఎఫ్‌బీఓ స్వర్ణలత పాల్గొన్నారు.

# హెల్త్ మిషన్ - 100 ప్రారంభం

## - జిల్లా కలెక్టర్ రాజర్షిషా

**ఆదిలాబాద్ ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్**



రాష్ట్రవ్యాప్తంగా ప్రజారోగ్యాన్ని మెరుగుపరచడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా హెల్త్ మిషన్ - 100 ప్రత్యేక ఆరోగ్య కార్యక్రమం చేపట్టిందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో "హెల్త్ మిషన్ - 100" ప్రత్యేక ఆరోగ్య కార్యక్రమం పై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మార్చి 2 నుండి జూన్ 9 వరకు కొనసాగే ఈ బృహత్తర కార్యక్రమం ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, కౌమార దశలోని వారు, వృద్ధులకు నాణ్యమైన వైద్య సేవలను నేరుగా చేరువ చేయడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని అన్నారు. ఈ మిషన్ మొత్తం నాలుగు దశల్లో అమలవుతుందని కలెక్టర్ తెలిపారు. మొదటి దశలో భాగంగా మార్చి 31 వరకు మాతా శిశు ఆరోగ్యం, పాఠశాల విద్యార్థుల హెల్త్ స్క్రీనింగ్, వృద్ధులకు ప్రత్యేక ఓపీ సేవలు అందిస్తారు. మార్చి 27 నుండి ప్రారంభమయ్యే రెండవ దశలో 30 ఏళ్లు పైబడిన వారికి బీపీ, షుగర్ మరియు క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహిస్తారు. మూడవ దశలో క్షయ, హెచ్ఐవి వంటి అంటువ్యాధుల నియంత్రణతో పాటు ఎండదెబ్బ నివారణ చర్యలపై అవగాహన కల్పిస్తారు. చివరిగా నాలుగవ దశలో పట్టణ ప్రాంతాల్లోని 145 యూపీహెచ్‌సీలను పాలీ క్లినిక్‌లుగా మార్చి స్పెషలిస్ట్ సేవలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు. ముఖ్యంగా, ఈ 100 రోజుల్లో రాష్ట్రంలోని 42 లక్షల మంది పొదుపు సంఘాల మహిళలకు 30 రకాల పారామితులతో కూడిన డిజిటల్ హెల్త్ ప్రొఫైలింగ్‌ను పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో మొబైల్ మెడికల్ యూనిట్ల ద్వారా ఇంటి వద్దకే వైద్య సేవలు అందిస్తామని, కొత్తగా నిర్మించిన టిమ్స్ ఆసుపత్రుల ప్రారంభంతో వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు వస్తాయని వివరించారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి నరేందర్ రాథోడ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## కారుణ్య నియామకాలు పొందిన ఉద్యోగులందరూ క్రమశిక్షణతో తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలి.

## : జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

**నిర్మల్ ప్రతినిధి మార్చి 2, సూర్య మేజర్ న్యూస్.**

సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో కారుణ్య నియామకాలు పొందిన 18 మంది అభ్యర్థులకు నియామక పత్రాలను కలెక్టర్ అందజేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నియామకాలు పొందిన వారికి శుభాకాంక్షలు తెలియజేసారు. వివిధ కారణాల వల్ల గత మూడు




సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాలను పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ఏ స్థాయి ఉద్యోగమైనా బాధ్యతతో, క్రమశిక్షణతో నిర్వహించి, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మొత్తం 18 మందిలో 13 మందికి జూనియర్ అసిస్టెంట్, 4 మందికి ఆఫీస్ సబార్డినేట్, 1 వ్యక్తికి కామాటి పోస్టులకు సంబంధించిన నియామక పత్రాలు అందజేసారు. నియామక పత్రాలు అందుకున్న వారు జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, కలెక్టరేట్ ఏవో స్వాతి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జేత్వాన్ బుద్ధ విహార్‌లో సత్యాగ్రహ దివస్

**వాంకిడి, మార్చి 2,సూర్య మ్యూజిక్ న్యూస్**

మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో సోమవారం సత్యాగ్రహ దివస్‌ను నిర్వహించారు. అంబేద్కర్ సంఘం, భారతీయ బౌద్ధ మహాసభ ఆధ్వర్యంలో అంబేద్కర్ రామ్ మందిర్ దీక్ష దివస్ సందర్భంగా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 1930 మార్చి 2న మహారాష్ట్రలోని నాసిక్ పట్టణంలో రామమందిరంలో దళితులకు ప్రవేశాన్ని నిరాకరించడాన్ని నిరసిస్తూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వేలాది మంది అనుచరులతో కలిసి సత్యాగ్రహం చేపట్టారని వివరించారు. అనంతరం ఆలయ ప్రవేశం సాధించడంతో ఆ రోజును దేశవ్యాప్తంగా సత్యాగ్రహ దివస్‌గా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అశోక్ మహుల్కర్, దుర్గం సందీప్, రోషన్ ఉప్రే, దుర్గం దుర్గాజీ, విజయ్ ఉప్రే, రామ్టెంకి ప్రతాప్, ప్రకాష్ ఉప్రే, ప్రసాద్, నూతన్, దుర్గం స్వాగత్ తదితరులు పాల్గొన్నారు.



గర్భాశయ క్యాన్సర్ నిర్మూలనకు

# ప్రత్యేక చర్యలు

## - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య

**మంచిర్యాల,మార్చి 2, సూర్య మేజర్ న్యూస్ :**

మహిళలలో గర్భాశయ క్యాన్సర్ నిర్మూలనకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదన కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, ఇతర అధికారులతో కలిసి గర్భాశయ క్యాన్సర్ నిర్మూలన సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం గర్భాశయ క్యాన్సర్ అంతం చేసేందుకు ప్రభుత్వం నడుము బిగించిందని, ఇందులో భాగంగా జిల్లాలో 14 సంవత్సరములు నిండిన 15 సంవత్సరంలో లోపు ఉన్న బాలికలకు సుమారు 8 వేల 184 మంది బాలికలకు హెచ్.పి.వి. వ్యాక్సిన్ అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. ఒక డోసు ఎడమ చేతికి ఇచ్చిన తర్వాత చూపుడు వేలికి గుర్తింపు కోసం ఇంకు పెడతారని, వివరాలను యూవిన్ పోర్టల్ లో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమము 3 నెలల పాటు కొనసాగుతుందని, తర్వాత ఈ కార్యక్రమమును జాతీయ టీకాల కార్యక్రమంలో కలపడం జరుగుతుందని తెలిపారు. వ్యాక్సిన్ వేయించుకునే పిల్లలు, ఆయా పాఠశాలల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి పేరెంట్స్ టీచర్ సమావేశం నిర్వహించి, ఈ వ్యాక్సిన్ ఉపయోగం వివరములు తెలియజేసిన తర్వాత వ్యాక్సిన్ వేయడం జరుగుతుందని, వ్యాక్సిన్ తీసుకునే పిల్లలు ఖచ్చితంగా టిఫిన్ / భోజనం చేసి రావాలని తెలిపారు. టీకా తీసుకున్నాక అరగంట పాటు వ్యాక్సిన్ కేంద్రంలోనే ఉండాలని, వ్యాక్సిన్ తీసుకోవడం పూర్తిగా స్వచ్ఛందమని, అనారోగ్యంతో ఉన్నా, అలర్జీలు ఉన్నా వ్యాక్సిన్ వేయరని తెలిపారు. మాతా శిశు సంరక్షణ కేంద్రంలో పిపి యూనిట్లలో, ఏరియా ఆసుపత్రులు, సామాజిక ఆరోగ్య కేంద్రాలలో, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు, వైద్యాధికారుల ఆధ్వర్యంలో టీకా అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, విద్యాశాఖ, ఇంటర్ విద్యాశాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖల అనుసంధానంతో, స్థానిక ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ ఈ కార్యక్రమమును చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారి డా. ఏ ప్రసాద్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, డిపిఓ ప్రశాంతి, సిహెచ్ఓ లింగారెడ్డి, వెంకటేశ్వర్లు, లక్ష్మణస్వామి, పద్మ, డి పి హెచ్ ఎన్ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పిల్లలకు మానసిక ఆరోగ్యం అవసరం

## - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య

**మంచిర్యాల,మార్చి 2, సూర్య మేజర్ న్యూస్ :**

పిల్లలకు మానసిక ఆరోగ్యము అవసరమని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా అదనపు కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, వైద్య శాఖ అధికారులతో కలిసి కార్యక్రమ సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలలో మానసిక పరివర్తన కలుగజేయడం, ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయడం,



పౌష్టికాహారము, జీర్ణమయ్యే ఆహార పదార్థాలు తీసుకోవడం అలవాటు చేయాలని తెలిపారు. మానసిక ఆరోగ్యంలో భాగంగా ఎలాంటి సందేహాలున్న 14416 నంబర్ లో సంప్రదించినట్లయితే ప్రత్యేక వైద్య నిపుణులచే ఆరోగ్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. మానసిక ఒత్తిడికి గురవుతున్నా, పరీక్షలకు భయపడుతున్న ఉచిత కౌన్సిలింగ్ ద్వారా టెలిమేడ్ మానస్ కార్యక్రమంలో భాగంగా సేవలు పొందవచ్చని తెలిపారు. 8 ఆర్ బి ఎస్ కే బృందాల ద్వారా జిల్లాలోని అన్ని పాఠశాలలలో పరీక్షలు జరిగే కేంద్రాలలో అవగాహన కార్యక్రమాలను ప్రదర్శించడం జరుగుతుందని, విద్యార్థులు భయపడకుండా పరీక్షలు రాయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారులు డా. ఏ ప్రసాద్, డిపిఓ ప్రశాంతి, సిహెచ్ఓ లింగారెడ్డి, వెంకటేశ్వర్లు, లక్ష్మణస్వామి, సంపత్ కుమార్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, జిల్లాలోని ఆర్ బి ఎస్ కే వైద్యులు పాల్గొన్నారు.

# పర్యావరణ విద్యపై అవగాహన కార్యక్రమం

**ఆదిలాబాద్ ప్రతినిధి,మార్చ్ 02,సూర్య మేజర్ న్యూస్**

ఎన్విరాన్మెంటల్ ఎడ్యుకేషన్ లో భాగంగా గా ఈ రోజు విద్యార్థి బిఈడి కాలేజ్ లో మట్టితో పాత్రల తయారీ దాని వాళ్ళ కలిగే ప్రయోజనాలను




విద్యార్థులకు వివరించడం జరిగింది.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా జిల్లాసైన్స్ ఆఫీసర్ ఆరే భాస్కర్ రీసెర్చ్ కోఆర్డినేటర్ గచి?ట్. డైట్ డాక్టర్ కోలా కిరణ్ కుమార్, కళాశాల సెక్రటరీ బి ప్రభాకర్ రెడ్డి, కళాశాల ఎన్ జి సి కోఆర్డినేటర్ డాక్టర్ నరేందర్ రెడ్డి పాల్గొనడం జరిగింది.

# గ్రామాల్లో పగలు విద్యుత్ వెలుగులే..!

## --జీపులపై విద్యుత్ బిల్లుల భారం

**కాగజ్ నగర్ రూరల్, మార్చి 2 సూర్య మేజర్ న్యూస్**

సేవ్ ఎనర్జీ.. సేవ్ నేషన్ అనే ప్రభుత్వాల ఆదేశాలను అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. గ్రామపంచాయతీలో పగల సైతం విద్యుత్ దీపాలు వెలుగుతున్నాయి. కాగజ్ నగర్ మండలంలోని మోసం గ్రామపంచాయతీ పరిధిలో గల గ్రామాల్లో పగల సైతం కరెంటు బుగ్గలు



వెలుగుతూనే ఉన్నాయి. రాత్రి సమయాల్లో విద్యుత్తు లైట్లు ఆన్ చేసి, ఉదయం కాగానే ఆఫ్ చేయాల్సిన.. గ్రామపంచాయతీ పాలకులు అవేమి పట్టించుకోవడం లేదు. పోనీ మందుల అధికారులైన పట్టించుకున్న దాఖలాలు లేవు. మండలంలోని చాలా గ్రామాల్లో గజ్జిగూడ, నాగంపేట, రాస్పల్లి, మాలిని, సార్ సాల .. ఇలా చెప్పుకుంటూ పోతే దాదాపు చాలా గ్రామాల్లో 24/7 విద్యుత్తు లైట్లు వెలుగుతూనే ఉన్నాయి. గ్రామాల్లో ఆన్ ఆఫ్ బటన్లు లేకపోవడంతో, అలాగే గ్రామపంచాయతీలో చూసే సిబ్బంది సైతం సరిగ్గా విధులు నిర్వహించకపోవడంతో విద్యుత్ పొదుపు ను గాలికి వదిలి వేశారు. దీంతో గ్రామపంచాయతీలో విద్యుత్ చార్జీలు అధికంగా చెల్లించాల్సిన పరిస్థితి దాపురిస్తుంది. మరి ఎప్పటికైనా అధికారులు స్పందించి విద్యుత్కు పొదుపు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# గ్రామాల్లో ఘనంగా కాముని దహనం

**ముధోల్, మార్చ్ ,(సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన ముధోల్ తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం రాత్రి గ్రామస్తులు కామ దహనం చేశారు. మండల కేంద్రంలో పాత బస్టాండ్ ఆవరణలో అధికారికంగా ప్రభుత్వము ఆధ్వర్యంలో కాముని దహనం చేశారు. అదేవిధంగా ఆయా కాలనీలో ప్రజలు కాముని దహనం చేశారు. గ్రామాల్లో సైతం గ్రామస్తులు ఆధ్వర్యంలో కాముని దహన ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. హటరీలి పండుగకు ఒక రోజు ముందు రాత్రి కాముని దహనం చేయడం అనవాయితీగా వస్తోంది. కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీలత, డిప్యూటీ తహసిల్దార్ తెలంగ్ రావు , ఆర్ ఐ నారాయణ పటేల్, మున్నూరు కాపు తాలూకా అధ్యక్షులు రోళ్ళ రమేష్,విడిసి అధ్యక్షులు విట్టల్,కోశాధికారి వెంకటేష్, నాయకులు సోమేష్, మాణిక్ దాస్ తో పాటు రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.



# ప్రశాంత వాతావరణంలో హోలీ పండుగను జరుపుకోవాలి :ఎస్సై అనిల్ కుమార్

**పెంచికల్ పేట్, మార్చి 2, సూర్య మేజర్ న్యూస్ :**



కొమురం భీం జిల్లా ఎస్పీ నితిక పంత్ ఆదేశాల మేరకు పెంచికల్ పేట్ మండల ప్రజలు హోలీ పండుగను ప్రశాంత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలని ఎస్సై అనిల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎవరిని ఇబ్బందులకు గురి చేయకుండా, ఇతరుల మనోభావాలు దెబ్బతీయకుండా హోలీ ని నిర్వహించుకోవాలన్నారు. యువకులు మద్యం మత్తులో వాహనాలు నడపవద్దని, ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, సంప్రదాయ రంగులను మాత్రమే వాడాలని కోరారు.

## మహిళా ఉద్యోగులకు పోష్ యాక్ట్ పై

# అవగాహన కలిగి ఉండాలి

## - ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణా

**మందమర్రి, మార్చి 2, సూర్య మేజర్ న్యూస్.**

పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధం, నివారణ, పరిష్కారాలకు సంబంధించిన పోష్ యాక్ట్ నిబంధనల పట్ల మహిళలందరికీ పూర్తిస్థాయిలో అవగాహన ఉండాలని ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణా అన్నారు. ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలోనీ కాన్ఫరెన్స్ హాల్లో జిఎం ఆఫీస్ లో పనిచేస్తున్న మహిళలందరికీ మదర్ తెరిసా ఎడ్యుకేషనల్, సోషల్ సర్వీస్ సొసైటీ వారి సహకారంతో సెక్సువల్ అరెస్మెంట్ ఆఫ్ ఉమెన్ యట్ వర్క్ ప్లేస్ ఆక్ట్ 2013 ప్రకారం పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధం, నివారణ, పరిష్కారాలకు సంబంధించిన పోష్ యాక్ట్ ఈ చట్ట ప్రకారం ప్రతి సంస్థలో మహిళలందరికీ పూర్తిస్థాయిలో అవగాహన ఉండాలని సోమవారం అంతర్గత ఫిర్యాదుల కమిటీ వారిచే పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన జనరల్ మేనేజర్ మందమర్రి ఏరియా ఎన్ రాధాకృష్ణ మహిళలకు ప్రశ్నాపత్రాలు అందజేసి పరీక్షలను ప్రారంభించినారు. అనంతరం వారు మాట్లాడుతూ 2013 ఆక్ట్ ప్రకారం పోష్ ఆక్ట్ కింద మహిళలకు లైంగికంగా పని స్థలాలలో ఎలాంటి ఇబ్బంది కలిగిన ఈ ఆక్ట్ ద్వారా అంతర్గత ఫిర్యాదుల కమిటీకి ఫిర్యాదు చేయాలని అన్నారు. ఈ వ్రాత పరీక్షలలో ముగ్గురిని ఎంపిక చేసి వారికి అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున ముఖ్య అతిధులచే ప్రశంసా పత్రాలను అందజేస్తారని జిఎం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డి జి ఎం పర్సనల్ అశోక్, మదర్ తెరిసా ఎన్.జి. ఓ. ప్రెసిడెంట్ కె భువనేశ్వరి, అంతర్గత ఫిర్యాదుల కమిటీ సభ్యులు, డివైఎఫ్ఎం, ఎఫ్ అండ్ ఏ సరిత, ఎస్టేట్ అధికారి నవనీత, సీనియర్ పిఓ రవళి, ఇన్విజిలేటర్స్ రూపలత, అనిత, రమణకుమారి (సింగరేణి హై స్కూల్), సత్యనారాయణ సీనియర్ పివో, మదర్ తెరిసా సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.



# దుద్దిల్ల శ్రీపాద రావు జయంతి వేడుకలు

**బెల్లంపల్లి, మార్చి 02, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి ఏరియా గోలేటి జనరల్ మేనేజర్ కార్యాలయం ఆవరణలో సోమవారం రోజున ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ అసెంబ్లీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం.విజయభాస్కర్ రెడ్డి శ్రీపాదరావు చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. స్పీకర్ గా, ఎమ్మెల్యే గా ఉమ్మడి రాష్ట్రంలో ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏరియా




ఇంజినీర్ కృష్ణ మూర్తి, ఎస్ఓ టు జిఎం కె. రాజమల్లు, డీజీఎం(ఐఈడి) ఉజ్వల్ కుమార్ బెహెర, డిజీయం (సివిల్) మదినా బాషా, ఫైనాన్స్ మేనేజర్ రవికుమార్, ఏరియా సర్వే అధికారి అప్సర్ పాషా, పర్సనల్ డిపార్ట్ మెంట్ హెచ్ ఓ డి రాజేశ్వర్ రావు, ఎస్టేట్ అధికారి సాగర్, సెక్యూరిటీ అధికారి శ్రీధర్, సీనియర్ పిఓ శ్రీనివాస్, ఐటీ హెచ్ ఓ డి ముజీబ్, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ మేళా ను నిరుద్యోగ యువత - సద్వినియోగం చేసుకోవాలి.ఉట్నూర్ మండలం లోని సర్పంచు లతో జాబ్ మేళా గోడ పత్రికలు విడుదల చేశారు సీఐ మాడవి ప్రసాద్

**ఉట్నూర్ సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మార్చి 10న ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళా ను ఏజెన్సీ ప్రాంతంలోని నిరుద్యోగ యువతీ, యువకులు గ్రామాలలో వున్నా యువకులకు సద్వినియోగం చేసుకోవాలని ఉట్నూర్ మండలంలోని గ్రామ సర్పంచ్ లతో సీఐ మడవి ప్రసాద్ అన్నారు.మరియు గ్రామాలలో సి సి కెమెరాలను ఏర్పాటు మరియు రోడ్డు పక్కన ఉన్న పొదల తొలగింపు విషయాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రత్యేక కృషితో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు వివిధ కంపెనీలలో 2000 ఉద్యోగాలు కల్పించుటకు జాబ్ మేళా ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. జాబ్ మేళా గోడ పత్రికలపై స్కాన్ చేసి నిరుద్యోగులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎస్సై గుంపుల విజయ్ కానిస్టేబుల్ సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

